

మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన వైఎస్సార్ పార్టీ మహిళలు



ధర్మారం మండలం నాయకపు తండా నుంచి పార్టీలో చేరిన యువకులతో మంత్రి ఈశ్వర్

# బీఆర్‌ఎస్‌లో చేరికల జోరు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- ఈవీఎంలపై అవగాహన కల్పించాలని క్యాడర్‌కు సూచన

ధర్మపురి/ధర్మపురి రూరల్, నవంబర్ 23: బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి ఈశ్వర్ సమక్షంలో ఆ పార్టీలో చేరికలు వెల్లువెత్తుతున్నాయి. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై నియోజకవర్గంలోని వివిధ పార్టీల నుంచి భారీగా చేరుతున్నారు. తాజాగా గురువారం ధర్మపురిలోని పార్టీ కార్యాలయంలో వైఎస్‌ఆర్ తెలంగాణ పార్టీ నియోజకవర్గ మహిళ కో ఆర్డినేటర్ బర్ల మమత యాదవ్‌తో పాటు దాదాపు 50 మంది మహిళలు కొప్పుల సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అలాగే ధర్మారం మండలం నాయకపుతండా నుంచి బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు రవినాయక్, బాలనాయక్ ఆధ్వర్యంలో దాదాపు 100 మంది యువకులు చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చాక జరిగిన అభివృద్ధి, గత కాంగ్రెస్ పాలనలో పడ్డ కష్టాలను ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రతి ఒక్కరికీ వివరించాలన్నారు. ముఖ్యంగా ఈవీఎంల గురించి వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. ధర్మపురి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరామన్నారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులున్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు

## కొప్పులపై ఆరోపణలు సరికాదు

### గుంట భూమిలేని నువ్వు 30 కోట్ల ఆస్తులెలా సంపాదించావు

### కటారి చంద్రశేఖర్ రావుపై బీఆర్‌ఎస్ నాయకులు ఫైర్

### గొల్లపల్లిలో విలేకరుల సమావేశం

గొల్లపల్లి, నవంబర్ 23: మచ్చలేని ప్రజల మనిషి, అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడే ధర్మపురి ధర్మరాజు కొప్పుల ఈశ్వర్‌ను ఆరోపణలు సరికాదని బీఆర్‌ఎస్ నాయకులు మండిపడ్డారు. గొల్లపల్లి మండల కేంద్రంలో మంగళవారం జరిగిన కాంగ్రెస్ బహిరంగ సభలో కటారి చంద్రశేఖర్ రావు మంత్రి కొప్పుల ఈశ్వర్‌పై అనుచిత ఆరోపనలు చేశారని, ఆ ఆరోపణల్లో నిజంలేదని అన్నారు. ఈ మేరకు ఆరోపణలను ఖండిస్తూ బీఆర్‌ఎస్ నాయకులు గురువారం గొల్లపల్లి ఆర్యవైశ్య సంఘ భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ నక్క శంకరయ్య, జడ్పీటీసీ జలంధర్, జిల్లా సహకార సంఘాల అధ్యక్షుడు రాజసుమన్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మాండ్లు మాట్లాడుతూ, 2001లో గుంట భూమిలేని చంద్రశేఖర్ రావు 30 కోట్ల ఆస్తులు ఎలా సంపాదించారని ప్రశ్నించారు. ఎలాంటి వ్యాపారాలు గానీ వ్యవసాయం గానీ చేయకుండానే ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. గొప్ప నాయకుడిని విమర్శిస్తే గొప్పవాడివి కాలేవని సూచించారు. సమావేశంలో చందోలి ప్యాక్స్ చైర్మన్ మాధవ రావు, చిల్వాకోడూర్ ఎంపీటీసీ మహబూబ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్, పట్టణ అధ్యక్షుడు జలంధర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు లింగారెడ్డి, నారాయణ రెడ్డి, చిల్వాకోడూర్ మాజీ సర్పంచ్ రవీందర్, నాయకులు లింగా రెడ్డి, కొమురయ్య, లక్ష్మీరాజం, మల్లా రెడ్డి, రాకేశ్, జలంధర్, లక్ష్మణ్ రావు, నరేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## నర్సన్న సన్నిధిలో ఎన్నికల అబ్జర్వర్ పూజలు

ధర్మపురి, నవంబర్ 23: ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామివారి సన్నిధిలో పెద్దపెల్లి జిల్లా ఎన్నికల అబ్జర్వర్ శ్రీధర్ గురువారం పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న అధికారికి దేవస్థాన సిబ్బంది మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు చేయించి ఘనంగా ఆశీర్వదించారు. పూజల అనంతరం దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్ స్వామి వారి శేషవస్త్రం, ప్రసాదాలను అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వేద పండితుడు ముత్యాల శర్మ, ముఖ్య అర్చకుడు రమణయ్య, సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు నంభి నర్సింహమూర్తి తదితరులున్నారు.

# కొప్పుల గెలవాలని పూజలు



గొల్లపల్లి: ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



ముడుపు కడుతున్న నాయకులు

పెగడపల్లి, నవంబర్ 23: బీఆర్‌ఎస్ ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ భారీ మెజార్టీతో గెలవాలని కోరుతూ పెగడపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం బీఆర్‌ఎస్ యూత్ నాయకుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఏడుమోటలపల్లి, నందగిరి, ఐతుపల్లి, సుద్దపల్లి, నామాపూర్ గ్రామాల్లో కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

### గొల్లపల్లి మండల కేంద్రంలో

గొల్లపల్లి, నవంబర్, 23; ధర్మపురి బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గురువారం గొల్లపల్లి మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ శ్రేణులు రోడ్డుపై వ్యాపారు దుకాణాదారులను కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు లింగా రెడ్డి, వీరస్వామి, కొమురయ్య, రమేశ్, రత్నం, రామన్న, గణేశ్, లక్ష్మణ్‌రావు, చందుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

### కొండగట్టులో ముడుపు కట్టి.. పూజలు చేసి

వెల్గటూర్, నవంబర్ 23: ధర్మపురి నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ భారీ మెజార్టీతో గెలుపొందాలని కొండగట్టులో ఆంజనేయస్వామి ఆలయంలో వెల్గటూర్ వైస్ ఎంపీపీ ముస్కు కవిత దేవేందర్‌రెడ్డి ముడుపు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు గంగాధరి శంకరయ్య, మేర్గు కుమార్ తదితరులు ఉన్నారు.



పెగడపల్లి: ఏడుమోటలపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మాట్లాడుతున్న మాల సంఘాల జేఏసీ నాయకులు

## మాలల సంపూర్ణ మద్దతు బీఆర్‌ఎస్‌కే

### కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

### తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ రామ్‌చందర్

ధర్మపురి/ధర్మపురి రూరల్, నవంబర్ 23: మాలల సంపూర్ణ మద్దతు బీఆర్‌ఎస్‌కేనని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రామ్‌చందర్ అన్నారు. గురువారం ధర్మపురిలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణలో మాలల సమస్యలను పరిష్కరిస్తామన్న బీఆర్‌ఎస్ పార్టీకి మాలల సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వం దళితుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తున్నదన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబంధు పథకం ద్వారా దళితులు వ్యాపారవేత్తలుగా ఎదుగుతున్నారని, ఎలాంటి పూచికత్తు లేకుండా రూ.10 లక్షలు ఇవ్వడం గొప్ప విషయమన్నారు. సచివాలయానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరుపెట్టడం, 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగిందన్నారు. ధర్మపురి నియోజకవర్గ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ముఖ్య సలహాదారు రావుల అంజయ్య, రాజు, శంకర్, బాలకృష్ణ, గిరి, కన్వీనర్ కనక రాజు, రవి, వినోద్‌కుమార్, నర్సింహ, వెంకన్న, కిషన్, సత్యనారాయణ, గోపాల్, బాబురావు తదితరులున్నారు.

## బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ సీనియర్ నాయకుడు



సాగర్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వ్యాళ్ల అనిత దేవేందర్‌రెడ్డి

వెల్గటూర్, నవంబర్ 23: రాష్ట్ర ప్రభుత్వం, నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీజేపీ సీనియర్ నాయకుడు ఎనగందుల సాగర్ ఆ పార్టీకి రాజీనామా చేసి గురువారం వెల్గటూర్ మాజీ జడ్పీటీసీ వ్యాళ్ల అనిత-దేవేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సింహాచలం జగన్, ఎండపల్లి సర్పంచ్ మారం జలేందర్‌రెడ్డి, నాయకులు గూడ రాంరెడ్డి, మైలారం సతీశ్, జగన్‌మోహన్‌రెడ్డి, కనుకుంట్ల శశిధర్‌రెడ్డి, బొమ్మగాని మొగిళి తదితరులున్నారు.

## వైభవంగా గోదావరి హారతి..



గోదావరి నదికి హారతినిస్తున్న భక్తులు, దేవస్థాన సిబ్బంది

ధర్మపురి, నవంబర్ 23: కార్తీక మాసం సందర్భంగా ధర్మపురి క్షేత్రంలో గోదావరి హారతి కార్యక్రమం వైభవంగా కొనసాగుతున్నది. కార్తీక మాసంలో 10వ రోజైన గురువారం లక్ష్మీనర్సింహస్వామివారి ఆలయం నుంచి సాయంత్రం దేవస్థాన సిబ్బంది మేళతాళాలతో గోదావరి నది వద్దకు చేరుకున్నారు. గోదావరి ఒడ్డున పండితులు గోదావరి నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం గోదావరికి భక్తిశ్రద్ధలతో హారతినిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోదావరిలో కార్తీక దీపాలను వదిలి భక్తి ప్రవత్తులను చాటుకున్నారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, రెనొవేషన్ కమిటీ సభ్యులు ఇందారపు రామన్న, వేద పండితులు బొజ్జ రమేశ్‌శర్మ, ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ వావిలాల తిరుపతి, ఉప ప్రధానార్చకుడు నేరెళ్ల శ్రీనివాసాచారి, ముఖ్య అర్చకుడు నంబి శ్రీనివాసాచార్యులు, అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్‌కుమార్, సంపత్‌కుమార్, రాజగోపాల్ పాల్గొన్నారు.